ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 13 -12-2024

జనరల్

1

# భళా గుకేశ్..! 18 ఏండ్ల వయస్సులో 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12:** భారత యువ స్టార్ డి. గుకేష్ చెస్ ప్రపంచానికి కొత్త ఛాంపియన్‌గా అవతరించాడు. సింగపూర్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేశ్ టైటిల్ గెలుచుకున్నాడు. ఈ విజయం గుకేశ్‌ను చెస్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపింది. డిసెంబర్ 12, గురువారం ఛాంపియన్‌షిప్‌లోని 14వ రౌండ్ లేదా చివరి రౌండ్‌లో గట్టి పోటీ నెలకొంది. ఈ సమయంలో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన డింగ్ లిరెన్ చిన్న పొరపాటు చేశాడు. ఆ పొరపాటు అతనికి భారీ నష్టాన్ని కలిగించింది. దీంతో అవకాశాన్ని అందిపుచ్చుకున్న గుకేశ్ కేవలం 18 ఏళ్ల వయసులోనే ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించి రికార్డు సృష్టించాడు. మొత్తానికి గుకేశ్ ఈ విజయంతో 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచాడు. సింగపూర్‌లో జరిగిన ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో చైనా ఆటగాడు డింగ్ లిరెన్, భారత ఆటగాడు డి. గుకేశ్ మధ్య గట్టి పోటీ జరిగింది. డింగ్ లిరెన్ గత సంవత్సరం ఈ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. కాబట్టి ఆయన డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈసారి పోటీలో పాల్గొన్నాడు. మరోవైపు, గుకేశ్ ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో విజయం సాధించడంతో ఈ ఛాంపియన్‌షిప్‌లో ఛాలెంజర్‌గా ప్రవేశించాడు. ఇకపోతే గుకేశ్, విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు చేరుకున్న రెండవ భారతీయుడిగా.. అలాగే ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన చెస్ ఛాంపియన్‌గా ఈ ఘనత సాధించాడు.

వీడో వింత దొంగ... రామంతపూర్‌లో కొట్టేస్తాడు... ఎర్రగడ్డలో అమ్మేస్తాడు! మరో ట్విస్ట్ ఏంటంటే?..



2లో

ప్రైవేట్ పార్ట్‌లో నొప్పంటూ ఆస్పత్రికి మహిళ.. ఎక్స్‌రే తీసి చూస్తే షాకే..?




3లో

ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డ్.. 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి టెస్లా చీఫ్..



3లో


అదంతా మోదీ క్రెడిటే.. ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు..



3లో

# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఓకే...

## - త్వరలోనే పార్లమెంట్‌కు 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12 :** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది.

పార్లమెంట్- పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబో తున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356,

మిగతా 2లో



# జమిలి ఎన్నికలపై.. కేటీఆర్ రియాక్షన్ ఏందంటే..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ను కేంద్ర సర్కారు తీసుకువస్తోంది. అయితే ఆ ప్రతిపాదనకు గురువారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావే శాల్లోనే ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఒకేసారి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు నిర్వహించాలని 2017లోనే ప్రతిపాదన చేశారని, ఆ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ..

అఖిల పక్ష సమావేశం నిర్వహించారని, ఆ మీటింగ్‌కు హాజరై ఆ ప్రతిపాదనకు మద్దతు ఇచ్చినట్లు కేటీఆర్ గుర్తు చేశారు. ఏడేళ్ల తర్వాత జమిలి ఎన్నికలకు క్యాబినెట్ ఆమోదం దక్కినట్లు మీడియా ద్వారా తెలుసుకున్నానని..

అయితే ఆ బిల్లు ఏ రూపంలో ఉందన్న అంశంపై క్లారిటీ లేదని కేటీఆర్ తెలిపారు. బిల్లుపై సమగ్ర విశ్లేషణ చేయాల్సి ఉంటుందని, ప్రాంతీయ పార్టీల గురించి బిల్లులో ఎటువంటి అంశాలను పొందుపరిచారో తెలుసుకోవాలని అన్నారు. తమ పార్టీలో దీనిపై చర్చ జరిగిన తర్వాతే తుది నిర్ణయం వెల్లడిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఈడ తిట్టుకున్నరు.. ఆడ కలుసుకున్నరు...

## - ఢిల్లీలో కిషన్ రెడ్డితో రేవంత్ రెడ్డి భేటీ.. ఎందుకంటే...?



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12:** రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మూడు రోజుల పాటు ఢిల్లీ పర్యటన కు వెళ్లిన రేవంత్ రెడ్డి వరసగా కేంద్ర మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కేంద్రమంత్రులకు పలు ప్రతిపాధనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తో భేటీ అయ్యారు.

ఈ సమావేశంలో రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కిషన్ రెడ్డితో తొలిసారి అధికారికంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సీఎంకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఇరువురి మధ్య రాష్ట్రంలోని పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిసింది. ఈ సమావేశంలో సీఎం, కేంద్రమంత్రికి కీలక ప్రతిపాధనలు చేసినట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక వీరిద్దరు తొలిసారి సమావేశం అవుతుండటంతో రాష్ట్ర రాజకీయాల్లో ఈ భేటీ ఆసక్తికరంగా మారింది. ఈ భేటీ అనంతరం రేవంత్ రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిశారు.

# షార్ట్ లిస్ట్ రెడీ.. సంక్రాంతికి రిలీజ్..! ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో

మిగతా 2లో

# ట్రోఫీ ఇక్కడ జరగడం సంతోషం.. పోస్టర్ ఆవిష్కరణలో సీఎం



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12:** హైద్రాబాద్ లో రేపు ప్రారంభం కానున్న సంతోష్ ట్రోఫీ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఫుట్‌బాల్ ఆటలో ప్రతిష్టాత్మకంగా జరిగే సంతోష్ ట్రోఫీకి ఈ సంవత్సరం హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ట్రోఫీ డిసెంబర్ 14 నుండి డిసెంబర్ 31 వరకు హైదరాబాద్ నగరంలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే సంతోష్ ట్రోఫీ పోస్టర్ ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం న్యూఢిల్లీలోని తన నివాసంలో ఆవిష్కరించారు.

# లగచర్ల రైతుకు బేడీలు... సీఎం రేవంత్ రెడ్డి సీరియస్



2లో



2లో

ఆ రైతులను విడిచి పెట్టమని రేవంత్‌కు చెప్పండి.. రాహుల్‌ని కోరిన కేటీఆర్..



2లో

రూ.500 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు.. ఏసీబీ కస్టడీకి ఏఈఈ నిఖేష్

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలు.. పోలీస్ శాఖ కొత్త ఆంక్షలు




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీలలో గ్రూప్-2 పరీక్షలు జరగనున్నాయన్న విషయం తెలిసిందే. టీజీపీఎస్సీ ఇప్పటికే పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా విడుదల చేసింది. ఈ పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలు జరగకుండా ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. పరీక్ష నిర్వహించే తేదీలలో పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో పోలీస్ ఆంక్షలపై సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి కీలక ప్రకటన విడుదల చేశారు. ఆంక్షలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ ఆంక్షలలో పరీక్ష కేంద్రాల 144 సెక్షన్ విధించడంతో పాటు ముఖ్యంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 5 నుంచి అంతకన్నా ఎక్కువ మంది గుమికూడి ఉండకూడదని అన్నారు. అలాగే పరీక్ష జరిగే సమయాలలో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఉండే జీరాక్స్, ఇంటర్నెట్ సెంటర్స్ తప్పకుండా మూసివేయాలని తెలిపారు. ఈ నిబంధనలు పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే వారికి వర్తించవు అని నోటీసులలో పేర్కొన్నారు.




# ఆ రైతులను విడిచి పెట్టమని రేవంత్‌కు చెప్పండి.. రాహుల్‌ని కోరిన కేటీఆర్..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** లగచర్ల ఘటన జరిగి ఈరోజుకు నెల రోజులు పూర్తి అయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ నంది నగర్ లోని తన నివాసం వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ఒక విషయం కోరుతున్నానని కేటీఆర్ అన్నారు.

లగచర్ల రైతులను విడిచి పెట్టమని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పాలని కోరారు. బీఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం క్రూరమైన నేరస్తులకు మాత్రమే బేడీలు వేస్తారని గుర్తుచేశారు. కానీ రైతులకు బేడీలు వేసి హింసిస్తున్నారని కేటీఆర్ అన్నారు. రైతులను ఇలా ఇబ్బందులు పెడితే చరిత్ర హీనులుగా మిగిలి పోతారని తెలిపారు. నిన్న మధ్యాహ్నం హీర్యా నాయక్ అనే రైతుకు సంగారెడ్డి జైలులో గుండె నొప్పి వచ్చింది అని చెప్పారు.ఆసుపత్రికి తీసుకెళ్లి కేవలం టెస్ట్ లు చేసి తీసుకు వచ్చారని గుర్తుచేశారు. గురువారం ఉదయం మరోసారి హీర్యా నాయక్ కు గుండె పోటు వచ్చిందని అన్నారు. అయినా సరే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదని కేటీఆర్ మండిపడ్డారు. గుండె పోటు వచ్చిన వ్యక్తిని బేడీలు వేసి పోలీసు వాహనంలో తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంత ఘోరంగా నడుపుతున్నారని మండిపడ్డారు. తన మీద దాడి జరగలేదని కలెక్టర్ మాట్లాడారని అన్నారు.

రేవంత్ రెడ్డి మాత్రం ప్రెస్టీజ్‌గా ఫీలై.. ఇంత రాద్ధాంతం చేస్తున్నాడని మండిపడ్డారు. రైతులను చిత్ర హింసలకు గురి చేశారని అన్నారు. నలభై మంది నెల రోజులుగా జైళ్లలో మగ్గుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అదాని కోసం భూములు ఇవ్వమంటే రైతులు ఇవ్వమన్నారని తెలిపారు.

## తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 12:** తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ అర్చకులు తెలిపారు. శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకుని చక్రత్తాళ్వారు, నరసింహస్వామి, ఆంజనేయ స్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేయగా మహావిష్ణువు ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేసిన పద్మనాభ మహర్షిని ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి స్వామివారిని ప్రార్థించాడు. స్వామి ప్రత్యక్షమై తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు.అనంతరం ఆ మహర్షి సుదర్శన చక్రాన్ని ఇక్కడే ఉంచి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా కోరడంతో తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉంచడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచిందని అర్చకులు వెల్లడించారు.

## బైక్ కొనివ్వలేదని తాళాలు మింగిండు.. చివరకు..?




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 12:** చిన్న చిన్న విషయాలకు యువత నిండు జీవితాలను ఆగం చేసుకోవడానికి కూడా వెనుకాడడం లేదు. చిన్నపాటి విషయాలకు మనస్తాపం చెంది ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఓ యువకుడు బైక్ కొనివ్వలేదని మనస్తాపం చెంది ఇనుప తాళాలు మింగిన ఘటన పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో జరిగింది. తనకు బైక్ కావాలని ఇంట్లో వాళ్లతో గొడవపడి నాలుగు తాళాలను మింగేశాడు. తాళాలు మింగిన యువకుడు భవాని ప్రసాద్‌కు తీవ్ర కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లాప్రోస్కోపీ విధానంతో ఎలాంటి సర్జరీ లేకుండా కడుపులో ఉన్న నాలుగు తాలాలను అత్యంత చాకచక్యంగా గుంటూరు ప్రభుత్వాస్పత్రి వైద్యులు వెలికితీశారు. ప్రస్తుతం యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

## 'వారికి పింఛన్లు ఇవ్వాలి'.. ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 12:** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు కూడా పింఛన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గురువారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సు లో ఈ మేరకు ఆయన సూచించారు. ఇక రానున్న 3 నెలల్లో అనర్హులను గుర్తించి పింఛన్లు కట్ చేయాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా అనర్హులు తేలితే కలెక్టర్లను బాధ్యులను చేస్తానని హెచ్చరించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అనర్హులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దీంతో అర్హత లేకున్నా పింఛన్లు తీసుకున్న వారి నుంచి అప్పటి వరకు తీసుకున్న పెన్షన్ మొత్తం రికవరీ చేయండి అంటూ సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పింఛన్ల కోసం తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లను ప్రాసిక్యూట్ చేయండి అన్నారు. పింఛన్ల కోసం మెడికల్ బోర్డుల నుంచి బోగస్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారు. ప్రత్యేకంగా కొన్ని ఆస్పత్రుల నుంచే ఈ బోగస్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## వీడో వింత దొంగ.. రామంతపూర్‌లో కొట్టేస్తాడు.. ఎర్రగడ్డలో అమ్మేస్తాడు! మరో ట్విస్ట్ ఏంటంటే?



- 100కి పైగా ఇళ్లల్లో దొంగతనం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** సాధారణంగా దొంగలు ఇంట్లోని డబ్బు, నగలను దొంగిలిస్తుంటారు. ఏమీ దొరకని సమయంలో విలువైన వస్తువులను ఎత్తుకెళుతుంటారు. అయితే ఇటీవలి కాలంలో కొందరు ఇంటి బయట ఆరేసిన బట్టలను కూడా దొంగలించారు. ఇదే వింత అనుకుంటే.. తాజాగా మరో వింత చోటుచేసుకుంది. ఇంటి బయట వదిలిన షూస్ ఎత్తుకెళుతున్నాడో వింత దొంగ. 100కు పైగా ఇళ్లలో షూస్ దొంగతనం చేసి.. చివరకు పట్టుపడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని రామంతపూర్‌లో చోటుచేసుకుంది. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ా% మల్లేష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా రామంతపూర్ పరిధిలో ఇంటి బయట వదిలిన షూస్ దొంగతనం చేస్తున్నాడు. ప్రతి రోజు కొత్త కొత్త షూస్ ఎత్తుకెళుతున్నాడు. ఇప్పటికే 100కు పైగా ఇళ్లలో షూస్ దొంగతనం చేశాడు. షూస్ మాయం అవుతుండటంతో.. రామంతపూర్ వాసులు నిఘా పెట్టారు. కాపు కాసి మరీ షూస్ దొంగ మల్లేష్‌ను పట్టుకున్నారు. అతడిని చితకబాది.. ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. ఉప్పల్ పోలీసులు మల్లేష్‌పై కేసు నమోదు చేసి విచారించగా అసలు విషయం తెలిసింది. రామంతపూర్‌లో కొట్టేసిన షూస్‌ను ఎర్రగడ్డ మార్కెట్లో రూ.100, రూ.200కి అమ్ముతున్నా అని తెలిపాడు. దాంతో పోలీసులు కంగు తిన్నారు. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇటీవల మద్యం మత్తులో వచ్చి పోలీస్ స్టేషన్‌లో హల్చల్ చేసిన మహిళ.. మల్లేష్ భార్యగా పోలీసులు గుర్తించారు. 'బరాబర్ తాగిన సర్' అని పోలీసులతో ఓ మహిళ అంటున్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే..

## నాలుగు రోజులు ధరణి బంద్.. ఎందుకంటే.?




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటా బేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కార్యక్రమం నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్ గ్రెడేషన్ స్టార్ట్ కానున్నది. సోమవారం అంటే 16వ తేదీ వరకు నడుస్తుంది. ఈ మధ్య కాలంలో ధరణి పోర్టల్ సేవలు అందుబాటులో ఉండవు. మూడు రోజుల నుంచి సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. బుధవారం నుంచే ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా ఓన్లీ సేల్ డీడ్ మాత్రమే అయ్యాయి. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యూల్స్ పని చేయలేదు. మధ్య మధ్యలో సైట్ లోడింగ్ అని చూపించింది.టెర్రాసిస్ సృష్టించిన సాఫ్ట్ వేర్, పోర్టల్ ని యథాతథంగా వాడడం ద్వారా అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలోనే ధరణి పోర్టల్ ని బంగాళాఖాతంలో కలిపేస్తామన్నది. అధికారంలోకి రాగానే ఆ పని చేసేస్తాం అన్నారు. పైగా ధరణి పోర్టల్ 35 మాడ్యూళ్లతో గందరగోళం నెలకొన్నది. దీన్ని సరళీకృతం చేసే పనిని ఎంతగా చేపట్టినా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని సమాచారం. తక్కువ మాడ్యూల్స్ తోనే రైతులకు సేవలందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏ సమస్య ఉన్నా ఒక్క మాడ్యూల్ కిందనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటును తీసుకురానున్నారు. ఐతే టెర్రాసిస్ రూపొందించిన సాఫ్ట్ వేర్ తో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ధరణి పోర్టల్ నిర్వహణను చేపట్టిన ఎన్ఐసీకి కూడా తలనొప్పిగా మారిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఓకే...




ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.

## షార్ట్ లిస్ట్ రెడీ.. సంక్రాంతికి రిలీజ్..! ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం

ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.

## లగచర్ల రైతుకు బేడీలు... సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12:** వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో అరెస్టు అయి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న రైతు హీర్యా నాయక్ ను చేతికి బేడీలతో ఆసుపత్రికి తీసుకు వెళ్లిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులను సీఎం ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇది ప్రజా ప్రభుత్వమని ఇలాంటి చర్యలను సహించబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. గత నెల 11న లగచర్లలో కలెక్టర్ పై దాడి కేసులో పులిచర్లకుంట తండాకు చెందిన ఈర్యానాయక్ రిమాండ్ ఖైదీగా సంగారెడ్డి జైల్లో ఉన్నారు.

అతడికి ఇవాళ గుండెపోటు లక్షణాలు కనిపించాయి.దీంతో జైలు సిబ్బంది వెంటనే అతడిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించాయి. అక్కడి నుంచి సెకండ్ ఒపీనియన్ కోసం గాంధీ ఆసుపత్రికి తరలిస్తామని అధికారులు చెప్పారు. కాగా ఆసుపత్రికి తరలించే సమయంలో ఈర్యా నాయక్‌ను బేడీలతో తీసుకురావడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గుండెపోటు వస్తే అమానవీయంగా గొలుసులతో ఆసుపత్రికి తీసుకురావడం ఏంటని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి అధికారుల తీరుపై మండిపడ్డారు.ద

## రూ.500 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు.. ఏసీబీ కస్టడీకి ఏఈఈ నిఖేష్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన ఇరిగేషన్ ఏఈఈ నిఖేష్ కుమార్ ను కోర్టు ఏసీబీ కస్టడీకి అప్పగించింది. దీంతో చంచల్ గూడ జైల్ నుండి ఏఈఈ నిఖేష్ ను నాలుగు రోజుల కస్టడీకి ఏసీబీ తీసుకున్నారు. హైదరాబాద్ లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ లో పని చేస్తున్న నిఖేష్ ఆదాయానికి మించి రూ.500 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు కూడబెట్టాడని ఏసీబీకి ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ డిసెంబర్ 1న నిఖేష్ ఇంటితో పాటు అతని కుటుంబ సభ్యులు, బంధువుల ఇండ్లలో సోదాలు నిర్వహించారు. దాదాపు రూ.500 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు కూడబెట్టాడని గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం నిఖేష్‌కు ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టింది. వాదనలు విన్న న్యాయస్థానం నిఖేష్‌కు 14 రోజుల పాటు జ్యేడీషిల్ రిమాండ్ విధించింది. బినామీ ఆస్తులపై దర్యాప్తు చేయాలని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. దీంతో ఏకీభవించిన కోర్టు 4 రోజుల పాటు కస్టడీకి అనుమతి ఇచ్చింది. దీంతో గురువారం నిఖేష్ ను ఏసీబీ కస్టడీకి తీసుకునింది.


## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే కాలేరు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 12:** అంబర్ పేట నియోజకవర్గం ప్రేమ్ నగర్ కు చెందిన కె.వంశీ అనారోగ్య సమస్యతో నిమ్స్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకున్నారు. ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2లక్షల విలువైన మంజూరు పత్రాన్ని గురువారం క్యాంపు కార్యాయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శుక్రవారం 13 -12-2024


# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యాయి. గురువారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 236 పాయింట్లు నష్టపోయి 81,289కి పడిపోయింది. నిఫ్టీ 93 పాయింట్లు కోల్పోయి 24,548 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:టెక్ మహీంద్రా (1.67%), భారతి ఎయిర్ టెల్ (1.56%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.31%), ఇన్ఫోసిస్ (0.92%), అదానీ పోర్ట్స్ (0.90%).
టాప్ లూజర్స్:ఎన్టీపీసీ (-2.76%), హిందుస్థాన్ యూనిలీవర్ (-2.42%), టాటా మోటార్స్ (-1.59%), మారుతి (-1.42%), ఎల్ అండ్ టీ (-1.26%).

## బ్రేకులు ఫెయిలైన స్కూల్ పిల్లల ఆటో.. రెప్పపాటులో తప్పిన భారీ ప్రమాదం..!



**ఇయ్యాల్టి న్యూస్, రంగారెడ్డి, డిసెంబర్ 12:** స్కూల్ నుంచి విద్యార్థులను ఇంటికి తీసుకువెళ్తున్న ఓ ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో స్వల్ప గాయాలతో విద్యార్థులు బయటపడ్డారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. బ్రేకులు ఫెయిల్ అయి విద్యార్థుల ఆటోకు ప్రమాదం జరిగింది.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్ రోడ్డులో ఓ ప్రైవేట్ స్కూల్ నుండి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తోంది ఓ ఆటో. ఈ క్రమంలో ఆటో బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో రోడ్డు కిందకు వెళ్లి రెండు స్తంభాల మధ్య ఇరుక్కుపోయింది ఆటో. హఠాత్తు పరిణామంతో విద్యార్థులు పెద్దగా అరవడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించారు. వాహనంలో ఇరుక్కుపోయిన విద్యార్థులను రక్షించారు. ప్రమాదంలో విద్యార్థులు ఎవరికి ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. వాహనదారులు స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా, ఘటనకు సంబంధించి ఆటో డ్రైవర్ తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫిట్‌నెస్ లేని వాహనాల పట్ల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నా ప్రమాణస్వీకారానికి రండి.. చైనా అధ్యక్షుడికి ట్రంప్ ఆహ్వానం!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించారు డొనాల్డ్ ట్రంప్. ఈ క్రమంలో ఆయన మరి కొన్ని రోజుల్లో పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇక, ఈ బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపినట్లు సమాచారం. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియాల్లో వార్తలు ప్రసారం చేశారు. జనవరి 20వ తేదీన ట్రంప్ యూఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని జిన్‌పింగ్‌కు ఆహ్వానం పలికినట్లు టాక్. అయితే, ఈ ఆహ్వానంపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం ఇప్పటి వరకు స్పందించలేదు. మరోవైపు, ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చైనా అధ్యక్షుడితో తనకు మంచి రిలేషన్స్ ఉన్నాయి.. ఈ మధ్యే తాము మాట్లాడుకున్నామని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు.

## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డ్.. 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి టెస్లా చీఫ్




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12:** టెస్లా, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డ్ సృష్టించాడు. వ్యక్తిగత సంపాదనలో తొలిసారిగా 400 బిలియన్ డాలర్ల క్లబ్ లోకి దూసుకుపోయాడు. ప్రపంచంలో ఇప్పటి వరకు ఇంత సంపాదించిన వ్యక్తి ఇంకొకరు లేరు. తాజాగా స్పేస్ ఎక్స్ లోని అంతర్గత వాటా విక్రయించడంతో ఆయన సంపాదన దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరగడంతో 439.2 బిలియన్ డాలర్లకు చేరిందని బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకటించింది. అయితే, 2022 చివరలో మస్క్ సంపాదన 200 బిలియన్ డాలర్ల కంటే కిందికి పడిపోయింది. కానీ, ఇటీవల అమెరికా ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన సంపాదన రాకెట్ లాగా దూసుకుపోతుంది. డొనాల్డ్ ట్రంప్ విజయంతో టెస్లా స్టాక్స్ దాదాపు 65 శాతం పెరిగిపోయాయి. అయితే, ఎలాన్ మస్క్ సంపాదన రోజురోజుకు పెరగడంతో.. ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి అత్యధిక విరాళాలు ఇచ్చాడు.
అలాగే, ట్రంప్ విజయంలో కీ రోల్ పోషించారు. దాంతో ట్రంప్ తన మంత్రివర్గంలో మస్క్ కు కీలక పదవిని కట్టబెట్టాడు. ఇక, అధ్యక్షుడిగా గెలిచిన ట్రంప్.. సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను క్రమబద్ధీకరిస్తారని, టెస్లా పోటీదారులకు మేలు చేసే ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై టాక్స్ క్రెడిట్ లను తొలగిస్తారని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయని బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ సూచీ పేర్కొంది.

## ప్రైవేట్ పార్ట్‌లో నొప్పంటూ ఆస్పత్రికి మహిళ.. ఎక్స్‌రే తీసి చూస్తే షాకే..?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12:** ఆ మహిళ బిడ్డకు జన్మనిచ్చి 18 సంవత్సరాలు గడుస్తోంది. అయితేనేం అప్పటి నుంచి ఆమె హెల్త్ కండిషన్ దిగజారిపోయింది. పొత్తికడుపులో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ.. నెలలో మూడు లేదా నాలుగు సార్లు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతోంది. తీరా ఏడాది కిందట ఓ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం వెళ్లగా.. అక్కడి సిబ్బంది ఎక్స్‌రే తీసి దెబ్బకు షాక్ అయ్యారు. ఆమె ప్రైవేటు పార్ట్‌లో కనిపించింది చూసి దెబ్బకు కళ్లు తెలేశారు. వివరాల్లోకి వెళ్తే.. థాయ్‌లాండ్‌కు చెందిన 36 ఏళ్ల మహిళ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా.. 18 ఏళ్లుగా తీవ్రమైన నొప్పితో బాధపడింది. 18 సంవత్సరాల క్రితం సదరు మహిళ ప్రసవ వేదనలో ఉండగా.. కుటుంబీకులు ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. ఆ సమయంలో ఆపరేషన్ చేస్తుండగా.. సదరు మహిళ ప్రైవేటు పార్ట్‌లో సూది పెట్టి మర్చిపోయారు వైద్య సిబ్బంది. అప్పుడు అధిక రక్తస్రావం అవుతుండటంతో.. గాయాన్ని కుట్లు వేయడం గురించి ఆలోచించారు తప్పితే.. సూది గురించి పట్టించుకోలేదు వైద్యులు. ఇక ఆ ఆపరేషన్ అనంతరం సదరు మహిళ పొత్తికడుపు, ప్రైవేటు పార్ట్‌లో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ వచ్చింది. నెలకు మూడు లేదా నాలుగు సార్లు వైద్యం చేయించుకుంటూ వచ్చింది. కానీ నొప్పి నుంచి మాత్రం ఉపశమనం లభించలేదు. గతేడాది ఆమె వైద్యం చేయించుకునేందుకు ఓ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా.. ఎక్స్‌రే అసలు విషయం బయటపడింది. శస్త్రచికిత్స నిర్వహించేందుకు వైద్యులు ప్రయత్నించగా.. ఆ సూది ఉన్న చోటును సరిగ్గా పరిశీలించలేకపోయారు. దీంతో ఆమె ఆపరేషన్ మూడుసార్లు వాయిదా పడింది. ఇప్పటికీ ఆ సూది ఆమె శరీరంలోనే ఉండగా.. మెడికల్ ఇన్సూరెన్స్ ఉండటంతో వల్ల ఇన్నేళ్లు తన వైద్యులు ఖర్చులు కడుతూ వచ్చానని సదరు మహిళ తెలిపింది.

## బోరు బావిలో పడ్డ బాలుడి కోసం 57 గంటల రెస్క్యూ.. చివరకు ..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12:** ఆడుకుంటూ వెళ్లిన ఐదేళ్ల బాలుడు ఆర్యన్ ప్రమాదవశాత్తు పొలంలోని 150 అడుగుల లోతులో గల బోరు బావిలో పడిపోయి.. ప్రాణాలు కోల్పోయాడు. ఇక, బాలుడి కోసం రెస్క్యూ టీం సుమారు 57 గంటల కష్టపడింది. 150 అడుగుల వరకు గొయ్యిని తవ్వి ఈ క్లిష్టమైన రెస్క్యూ ఆపరేషన్‌ను సక్సెస్ ఫుల్‌గా నిర్వహించారు. అయితే, అపస్మారకస్థితిలో ఉన్న బాలుడిని హాస్పటల్ కి తరలించారు. పలు వైద్య పరీక్ష చేసిన వైద్యులు బాలుడు మరణించినట్లు నిర్ధారించారు. ఈ విషాద సంఘటన రాజస్థాన్ రాష్ట్రంలోని దౌస జిల్లాలో జరిగింది.ఇక, రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలోని కాలిఖండ్ అనే గ్రామంలో సోమవారం నాడు ఐదేళ్ల బాలుడు ఆర్యన్ మధ్యాహ్నం 3గంటల సమయంలో బోరుబావిలో పడిపోయాడు. బోరుబావిలో పడ్డ గంట తర్వాత ఈ ఘటనపై సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్స్ వచ్చాయి. ఆ బాలుడి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు, జేసీబీలు, డ్రిల్లింగ్ మెషిన్లతో ఓ వైపు బాలుడి కోసం బోరు బావికి సమాంతరంగా జేసీబీలతో కంటిన్యూగా మట్టి తవ్వుతుంటే.. మరోవైపు బోరుబావిలోకి పైపుల ద్వారా ఆ బాలుడికి ఆక్సిజన్ పంపించారు. అయితే, ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. దాదాపు 160 అడుగుల వరకు నీటి మట్టం ఉంటుందని ఎన్డీఆర్ఎఫ్ అంచనా వేసింది. భూమి లోపల ఆవిరి కారణంగా బాలుడి కదలికలను కెమెరాలో బంధించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అదే సమయంలో భద్రతా సమస్యలు






కూడా తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. అయినా కూడా, 57 గంటల పాటు శ్రమించి బోరుబావి నుంచి ఆపస్మారక స్థితిలో ఉన్న ఆర్యన్ సేఫ్ గా బయటకు తీశారు. గ్రీన్ కారిడార్ ద్వారా అధునాతన లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌తో కూడిన అంబులెన్స్‌లో ఆర్యన్‌ను హాస్పటల్ కి తరలించినప్పటికి.. వైద్య పరీక్షలు నిర్వహిఽంచిన డాక్టర్లు బాలుడు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు.

## కేబినెట్ కూర్పుపై మళ్లీ అలిగిన షిండే.. ఢిల్లీ టూర్‌కు దూరం.!




**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12:** మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పడినా.. రాజకీయ పరిస్థితులు మాత్రం ఇంకా సద్దుమణగలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన 12 రోజులకు ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి వరకు ముఖ్యమంత్రి పదవిపై మహాయుతి కూటమిలో తీవ్ర పంచాయితీ జరిగింది. చివరికి బీజేపీనే.. ఆ పీఠాన్ని దక్కించుకుంది. దేవేంద్ర ఫడ్నవిస్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. ఉపముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ప్రమాణం చేశారు. అయిష్టంగానే ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఫడ్నవిస్ కేబినెట్ కూర్పు చేస్తున్నారు. ఇందుకు హైకమాండ్ పెద్దలను కలిసేందుకు బుధవారం హస్తినకు వెళ్లారు. బుధవారం సాయంత్రం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కర్‌ను కలిశారు. అమిత్ షాతో మంత్రివర్గంపై చర్చించారు. ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా ఢిల్లీలోనే మకాం వేశారు.
శివసేన నేత షిండే మాత్రం హస్తినకు వెళ్లలేదు. ముంబైలోనే ఉన్నారు. అయితే శివసేన హోంమంత్రి పదవిని ఆశిస్తున్నట్లుగా సమాచారం. కానీ హోంశాఖను ఇచ్చేందుకు ఫడ్నవిస్ సుముఖంగా లేనట్లు కనిపిస్తోంది. హోంశాఖను తన దగ్గరే పెట్టుకోవాలని ఫడ్నవిస్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శివసేన గుర్రుగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## ధన్‌ఖడ్‌పై కాంగ్రెస్ ఆరోపణలు సరికావు.. కేంద్ర మంత్రి నడ్డా ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 12:** రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే  సీనియర్ నాయకుడని, ఛైర్మన్ తీర్పు అంతిమమైందనే విషయం తెలుసుకోవాలన్నారు. గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో నడ్డా మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత ఖర్గే సభ నిర్వహణకు సహకరించడం లేదన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతలను మాట్లాడనివ్వడం లేదన్న కాంగ్రెస్ ఆరోపణలను నడ్డా తోసిపుచ్చారు. 'ఖర్గేకు పార్లమెంట్‌లో మాట్లాడేందుకు పుష్కలంగా అవకాశాలు ఇచ్చారు. అయితే తాను మాట్లాడబోనని పలు మార్లు రికార్డుల్లోనే చెప్పారు. చాంబర్‌కు పిలిచినా రావడానికి నిరాకరించారు. సభలో సహకరించడం కాంగ్రెస్ లక్ష్యం కాదు. పనితీరుకు ఆటంకం కలిగించడమే వారి ఉద్దేశం' అని వ్యాఖ్యానించారు.



## అదంతా మోదీ క్రెడిటే.. భారత ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
‘చూసి ముర్వాలె’
శుక్రవారం 13 -12-2024


# జర్నలిస్ట్‌ను కొట్టింది నిజమే... అందుకు చింతిస్తున్నాను కానీ: మోహన్ బాబు మరో ఆడియో విడుదల



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12 :** నేను మీడియా ప్రతినిధిని కొట్టిన మాట నిజమే... కానీ ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలని, అయినప్పటికీ అలా కొట్టినందుకు చింతిస్తున్నానని సినీ నటుడు మోహన్ బాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఆసుపత్రి నుంచి విడుదలయ్యాక వెల్లడించారు. ఈ మేరకు 11 నిమిషాల నిడివి గల వీడియోను విడుదల చేశారు. జర్నలిస్ట్‌ను కొట్టాలని తాను దైవసాక్షిగా అనుకోలేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కుటుంబ సమస్యల్లో ఎవరైనా జోక్యం చేసుకోవచ్చా? అని ప్రశ్నించారు. ప్రజలు, రాజకీయ నాయకులు దీనిపై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తన ఇంట్లోకి దూసుకొచ్చేవారు జర్నలిస్టులా? కాదా? తనకు తెలియదని వ్యాఖ్యానించారు. మీడియాను అడ్డు పెట్టుకొని తనపై దాడి జరగవచ్చని భావించానన్నారు. జరిగిన ఘటనకు మనస్ఫూర్తిగా చింతిస్తున్నట్లు తెలిపారు. తాను కొట్టడం తప్పే కావొచ్చు... కానీ ఏ సందర్భంలో అలా చేశానో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. మీ ఇంట్లో ఎవరైనా దూరితే... మీ ఏకాగ్రతను భగ్నం చేస్తే అంగీకరిస్తారా?... న్యాయాధిపతులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, వ్యాపారస్తులు, మీడియా ప్రతినిధులు దీనిపై ఆలోచించాలన్నారు. నేను కొట్టిన దెబ్బ అతనికి తగిలిందన్నారు. అందుకు బాధపడుతున్నానని... ఆ మీడియా ప్రతినిధి తనకు తమ్ముడి లాంటి వాడన్నారు. మీడియా ప్రతినిధి భార్యాబిడ్డల గురించి తాను ఆలోచించానని... కానీ తన గురించి ఎవరూ ఆలోచించలేదన్నారు. తాను సినిమాల్లో నటిస్తానని... నిజజీవితంలో మాత్రం నటించాల్సిన అవసరం లేదన్నారు. మీకు టీవీలు ఉన్నాయి... మాకు టీవీలు (చానళ్లు) లేవు... రేపు నేను కూడా టీవీని పెట్టవచ్చు... అది కాదు గొప్ప... కానీ మీడియా ప్రతినిధి మనసును గాయపర్చినందుకు చింతిస్తున్నానన్నారు. మనసును గాయపెట్టాక చింతించి లాభం ఏమిటని ఎవరైనా అడిగితే ఇక నేనేం చేయను... మీరు చేసిందేమిటని ప్రశ్నించారు. మళ్లీ మళ్లీ చెబుతున్నాను... అసలు అతను నిజంగా జర్నలిస్టా? కాదా? అని నాకు ఎలా తెలుస్తుంది? అని ప్రశ్నించారు. కొట్టడం తప్పైనప్పటికీ ఏ సందర్భంలో కొట్టానో చూడాలన్నారు. కానీ మీరు ఈ విషయాలు చెప్పడం లేదన్నారు. పైన భగవంతుడు చూస్తున్నాడని వ్యాఖ్యానించారు.



# సుడిగాలి సుధీర్ పెళ్లి ఫిక్స్? పెళ్లి కూతురు బ్యాగ్రౌండ్ తెలిస్తే షాకే..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** సుడిగాలి సుధీర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. జబర్దస్త్ లో చిన్న చిన్న స్కిట్లు చేసుకుంటూ ప్రేక్షకులకు పరిచయమైనా సుడిగాలి సుధీర్ సినిమాలు చేస్తూ.. ఇప్పుడు షోలకు హెూస్ట్ లగా చేస్తూ ఫుల్ బిజీ అయిపోయారు...ఒకానొక సమయంలో ఈటీవీ ఆన్ చేస్తే చాలు ఎక్కడపడితే అక్కడ కనిపించే సుడిగాలి సుధీర్.. ఇప్పుడు సర్కార్ అంటూ షో తెగ రచ్చ చేస్తున్నారు.. ఈ మధ్యకాలంలో సినిమాలు కూడా తగ్గిపోయాయనే చెప్పాలి..నిజానికి సుడిగాలి సుధీర్ లుక్స్ కూడా మాములుగా మారిపోలేదు... ఒకప్పుడు ఉన్న లుక్స్ కి ఇప్పుడు లుక్స్ చూస్తే అసలు ఈ సుడిగాలి సుధీర్ ఆ సుడిగాలి సుధీరేనా అనే డౌట్ వస్తుంది...ఇక ఇదంతా పక్కన పెడితే.. సుడిగాలి సుధీర్ కు పెళ్లి కుదిరిందట.. అది కూడా ఇండస్ట్రీకి చెందిన బడా ప్రొడ్యూసర్ కూతురుతో... ఏంటి నిజామా అనుకుంటున్నారా? ప్రస్తుతం ఇండస్ట్రీలో బాగా వినిపిస్తున్న వైరల్ వార్త ఇది..సుడిగాలి సుధీర్ ట్యాలెంట్ ను మెచ్చి... అతనికి ఫిదా అయినా ఓ బడా ప్రొడ్యూసర్ ఆయనకు కూతురును ఇచ్చి పెళ్లి చెయ్యాలని నిర్ణయించుకున్నారట..అయితే ఆ ప్రొడ్యూసర్ కు ఉన్నది ఒక్కగానొక కూతురు కాబట్టి ఆయనకు ఉన్న వేల కోట్ల ఆస్తులకు వారసురాలైన అమ్మాయిని పెళ్లి చేసుకోవడం వల్ల సుడిగాలి సుధీర్ జాతకం మారిపోబోతుందంటూ ప్రచారం జరుగుతుంది.. మరి సుడిగాలి సుధీర్ పెళ్లి ఎవరితో ఫిక్స్ అయ్యింది? ఎప్పుడు జరగబోతుంది? అసలు ఇండస్ట్రీలో వినిపిస్తున్న ఈ వార్త నిజమేనా? లేక గాలి వార్తనా అనేది తెలియాలంటే మరి కొంతకాలం ఆగాల్సిందే....



# హాట్‌గా రష్మిక మందన్న అందాల రచ్చ.. అవుతున్న సోషల్ మీడియా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** రష్మిక మందన్న విషయానికొస్తే.. అసలు సిసలు ప్యాన్ ఇండియా హీరోయిన్ గా తెలుగు నుంచి తమిళం వయా హిందీ అన్ని భాషల్లో సత్తా చూపెడుతోంది.త్వరలో ‘పుష్ప 2’ సహా పలు ప్యాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్స్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ హాట్ గా అందాల రచ్చ చేస్తోంది.

# మూడుముళ్ల బంధంతో ఒక్కటైన కీర్తి సురేష్, ఆంటోనీ.. పెళ్లి ఫోటోలు చూసారా..





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** టాలీవడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్, ఆంటోనీ ఇద్దరూ మూడు మూళ్ళ బంధంతో ఒక్కటయ్యారు. గురువారం వారి వివాహం గోవాలో అంగరంగ వైభవంగా జరిగింది. పెళ్లి అయిపోయిన నేపథ్యంలో కీర్తి సురేష్ తాజాగా తన వివాహ ఫోటోలు షేర్ చేసింది. కుటుంబ సభ్యుల సమక్షంలో గ్రాండ్ గా పెళ్లి బంధంలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీతో ఎంతో కాలంగా ప్రేమలో ఉన్నానని, డిసెంబర్ లో వివాహం చేసుకుంటున్నాం అని ఇప్పటికే చెప్పింది కీర్తి. చెప్పినట్టుగానే ఈ రోజు వీరి వివాహం జరిగింది. దాదాపుగా 15 సంవత్సరాల నుండి వీరు ఇద్దరూ ప్రేమలో ఉన్నారు. తమ ప్రేమ విషయాన్ని ఇంట్లో ఒప్పించి ఇన్ని ఏళ్ళ తర్వాత గ్రాండ్ గా ఆంటోనీని వివాహ మాడింది కీర్తి. ప్రస్తుతం కీర్తి షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## సోషల్ మీడియాను కుదిపేస్తున్న బోల్డ్ బ్యూటీ..

# నియా శర్మ హాట్ ఫోటోలు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** బుల్లితెర బ్యూటీ నియా శర్మ కు సోషల్ మీడియాలో ఫుల్ ఫాలోయింగ్ ఉంది. పలు వెబ్‌సిరీస్‌లలోనూ నియా శర్మ ఆకట్టుకొంది. తాజాగా ఈ అమ్మి ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండీగా మారాయి. ఈమె హాట్ ఫోటోలు యూత్‌ను తెగ ఆకట్టుకొంటున్నాయి.



# మరోసారి స్కిన్ షోతో రెచ్చిపోయిన నేహా శర్మ.. లేటెస్ట్ పిక్స్ వైరల్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** చిరుత సినిమాలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా పరిచయమైంది నేహా శర్మ, వరుణ్ సందేశ్ సరసన ‘కుర్రాడు’ సినిమాలో కనిపించింది. ఆ తర్వాత టాలీవుడ్లో పెద్దగా అవకాశాలు రాకపోయినా బాలీవుడ్లో బాగానే బిజీ అయ్యింది. కానీ తర్వాత అక్కడ కూడా ఫ్లాప్ అయింది.కాగా లేటెస్ట్ గా పోస్ట్ చేసిన పిక్స్ వైరల్ అయ్యాయి.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** వార్- బ్యూటీ మ్యాడ్ ఫోటోషూట్ సినిమాలతో పాటు వాణీకపూర్ సోషల్ మీడియాల్లోను నిరంతరం అభిమానులకు టచ్ లో ఉంది. ఈ భామ లేటెస్ట్ బోల్డ్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ లో వైరల్ అయ్యాయి.

# హాట్ హాట్‌గా వార్ బ్యూటీ వాణీ కపూర్... సోషల్ మీడియా షేక్

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com